# కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్నం

ఎ.డి.యమ్./SAO-OTS 2023/2026-27 తేది. 28.04.2026

## ముఖ్యమైన సర్క్యులర్

విషయము : పంట ఋణములు - **SAO-OTS 2023** పథకము - చేయబడిన మార్పులు - తెలియచేయుట - గురించి.

సూచిక :
1. కేంద్ర కార్యాలయ సర్క్యులరు నెం.ఎ.డి.యమ్./SAO-OTS 2023/2022-23, తేది. 30.03.2023 గలది.
2. బ్యాంకు పర్సన్స్ ఇన్‌చార్జి కమిటీ వారి తీర్మానము నెం. 4, తేది. 07.02.2026 గలది.
3. కేంద్ర కార్యాలయ సర్క్యులరు నెం.ఎ.డి.యమ్./SAO-OTS 2023/2025-26, తేది. 07.02.2026 గలది.
4. బ్యాంకు యొక్క మహాజన సభ తీర్మానము నెం. 2, తేది. 28.03.2026 గలది.

పై 3వ సూచిక ద్వారా రూ. 3.00 లక్షల వరకు పంట ఋణములు పొందియుండి మరణించిన సభ్యుల యొక్క ఋణఖాతాలకు సంబందించిన అసలు మొత్తమును పూర్తిగా తిరిగి చెల్లించినచో సదరు ఋణము పై చెల్లించవలసిన వడ్డీ మరియు అపరాధపు వడ్డీను పూర్తిగా మాఫీ చేయబడునని తెలియచేయడమైనది.

సదరు పథకమును పంట ఋణము పొందిన తేదీ మరియు రైతు మరణించిన తేదీతో సంబంధం లేకుండా వాయిదా మీరియున్న అన్ని పంట ఋణములకు 30.06.2026 వరకు అమలుపరచవలెనని పై 4వ సూచిక ద్వారా తీర్మానించియున్నారు.

మరియు తేది. 01.07.2026 నుండి పంట ఋణమ పొందిన రైతు చనిపోయిన తేదీ నుండి ఒక సంవత్సర కాలము వరకు మాత్రమే సదరు పథకమును అమలు చేయవలెనని తీర్మానించడమైనది. అనగా రైతు చనిపోయిన తేది నుండి ఒక సంవత్సరము లోపుగా సదరు రైతు యొక్క పంట ఋణము అసలు మొత్తమును పూర్తిగా చెల్లించినచో వడ్డీ మరియు అపరాధపు వడ్డీ మాఫీ సౌకర్యమును వర్తింపచేయబడుతుంది.

కావున, అందరు బ్రాంచి హెడ్స్ మరియు సూపరువైజర్లు బ్యాంకు మరియు పి.ఎ.సి.యస్‌లలో గల మరణించిన సభ్యుల తాలూకు పంట ఋణముల బకాయిలను వసూలుపరచుటకు తగు చర్యలు తీసుకొనవలెనని తెలియచేయడమైనది. అట్లు మాఫీ చేయబడిన మొత్తమును బ్యాంకు మరియు పి.ఎ.సి.యస్‌లు 60:40 నిష్పత్తిలో భరించవలసిన ఉన్నందున ఇందుతో జతపరచబడిన ప్రొఫార్మాలో డి.సి.సి.బి వాటా నిమిత్తము క్లెయిమ్ చేయవలసినదిగా తెలియచేయడమైనది.

<u>గమనిక</u> : క్లెయిమ్ Format తో పాటు మరణించిన సభ్యుల యొక్క లోన్ లెడ్జర్ కాపీ, డెత్ సర్టిఫికెట్ మరియు ఆధార్ కార్డు కాపీలను తప్పకజతపరచవలెను.

ముఖ్యకార్యనిర్వహణాధికారి

అన్ని పి.ఎ.సి.యస్‌ల సి.ఇ.ఓలకు / ఛైర్‌పర్సన్‌లకు.
అందరు బ్రాంచి మేనేజర్లు / సూపర్‌వైజర్లు.

<u>నకలు</u> :
అందరు సీనియర్ అధికారులకు / డిసిపిసిలకు / ఆడిటర్లకు
ఛైర్‌పర్సన్ వారి పేషికి.

Scanned with OKEN Scanner